ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 24 జనవరి 2026



# వండర్ కిడ్స్ ప్లే స్కూల్‌లో అంగరంగ వైభవంగా 'అక్షరాభ్యాసం'

**అక్షరాభ్యాసానికి భారీగా తరలివచ్చిన పేరెంట్స్**

**10వ తరగతి 'మిషన్ 596' విజయానికి ప్రత్యేక పూజలు**

**విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ**






యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: జ్ఞానానికి ప్రతిరూపమైన సరస్వతీ దేవి ఆశీస్సులతో, యాదగిరిగుట్ట పట్టణంలోని వండర్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రాంగణం విద్యార్థుల అక్షరార్చనతో పునీతమైంది. చిన్నారులను విద్యావనంలోకి ఆహ్వానిస్తూ స్కూల్ యాజమాన్యం వసంత పంచమి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన 'అక్షరాభ్యాస మహోత్సవం' అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో విజయవంతమైంది.

### సందడి చేసిన బాల సరస్వతులు

ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థినుల వేషధారణ. శ్వేత వస్త్రాలు ధరించి, వీణలు పట్టిన చిన్నారులు సాక్షాత్తు సరస్వతీ దేవి రూపాల్లో ముస్తాబై పాఠశాల అంతటా సందడి చేశారు. వారిని చూస్తుంటే అక్షర దేవతలే దిగివచ్చారా అన్నట్లుగా పేరెంట్స్‌ను మంత్రముగ్ధులను చేసింది.

### మిషన్ 596 లక్ష్యంగా.. 10వ తరగతి విద్యార్థులకు ఆశీస్సులు

వచ్చే మార్చి నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షలు రాయనున్న విద్యార్థుల కోసం పాఠశాల యాజమాన్యం ప్రత్యేక పూజలు నిర్వహించింది. 'మిషన్ 596' (ప్రతి విద్యార్థి అత్యుత్తమ మార్కులు సాధించాలనే సంకల్పం) విజయవంతం కావాలని కోరుతూ అర్చకుల మంత్రోచ్చారణల మధ్య సరస్వతీ అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. స్కూల్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్, ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి లు విద్యార్థులను ఆశీర్వదించి, పరీక్షల్లో ఒత్తిడి లేకుండా రాణించాలని ఆకాంక్షించారు.

### భవిష్యత్తు సారథులకు పుస్తకాల పంపిణీ

త్వరలో 10వ తరగతిలోకి అడుగుపెట్టబోతున్న విద్యార్థులకు శుభం కలగాలని కోరుతూ, వారికి పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు.




### జ్ఞానమే పరమావధి - గొట్టిపర్తి భాస్కర్

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్కూల్ ఫౌండర్ గొట్టిపర్తి భాస్కర్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ.. "జ్ఞానం, ధ్యానం మరియు సంగీతానికి ఆలంబనగా నిలిచే సరస్వతీ అమ్మవారి వైభవం అనంతమైనది. చిన్నతనం నుండే పిల్లలకు అక్షర జ్ఞానంతో పాటు సంస్కారవంతమైన విద్యను అందించడమే మన వండర్ కిడ్స్ లక్ష్యం" అని అద్భుతంగా వివరించారు.

### విద్యా ప్రమాణాల పట్ల నిబద్ధత

స్కూల్ ప్రిన్సిపాల్ గొట్టిపర్తి మాధురి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థిలోని సృజనాత్మకతను వెలికితీయడంలో ప్లే స్కూల్ పాత్ర కీలకమని పేర్కొన్నారు. అకాడమిక్ డైరెక్టర్ గొట్టిపర్తి వృతిక్ మాట్లాడుతూ.. ఆధునిక పద్ధతుల్లో, ఆటపాటల ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా తరలివచ్చిన తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని గ్రాండ్ సక్సెస్ చేశారు. ఇంచార్జ్ యూసుఫ్, కల్చరల్ ఇన్చార్జి హరీష్, వండర్ కిడ్స్ ప్లే స్కూల్ టీచర్లు పాల్గొని విజయవంతం చేసారు. పేరెంట్స్ అందరికీ ప్రసాదం పంపిణీ చేసారు.


















